
బోయిన్‌పల్లి చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, తదితరులు

ఆదయ్యనగర్ కమాన్ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని, బీఆర్ఎస్ నాయకులు


ఆరో వార్డు సీతారాంపురంలోని నివాళులర్పిస్తున్న గజ్జెల నాగేశ్, నాయకులు


సుభాష్‌నగర్‌లో రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి

సమన్యాయ స్ఫూర్తి చిహ్నం

- డాక్టర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రముఖులు, నేతలు
- రాజ్యాంగ నిర్మాత సేవలను కొనియాడిన పలువురు నాయకులు


సీతాఫల్‌మండిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, కార్పొరేటర్ హేమ

అంసా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్ లింబాద్రి, విద్యార్థి నాయకులు

అభ్యుదయ మాల వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. మర్రి శశిధర్‌రెడ్డి, కావ్యరెడ్డి, తదితరులు


బన్సీలాల్‌పేట్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని, కార్పొరేటర్ హేమలత, తదితరులు

గాంధీ దవాఖానలో నివాళులర్పించిన సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు, సిబ్బంది

మెట్టుగూడ చౌరస్తాలో కార్పొరేటర్ రాసూరి సునీత

రైల్ నిలయం అంబేద్కర్‌నగర్ బస్తీలో సంతోష్‌యాదవ్, తదితరులు

సంజీవయ్య వీకర్ సెక్షన్‌కాలనీ పార్కులో నివాళులర్పిస్తున్న బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ, కొంపల్లి దాస్, భూమయ్య, రాజు

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు వద్ద మాట్లాడుతున్న రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ మన్నె క్రిషాంక్, చిత్రంలో గజ్జెల నాగేశ్

బొల్లారం ఆదర్శ నగర్‌లో నివాళులర్పించిన రామకృష్ణ, బాల్‌రాజు

ఏడో వార్డు లాల్ బజార్‌లో కేబీ శంకర్‌రావు, తదితరులు

అడవయ్య చౌరస్తాలో రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర, తదితరులు

సికింద్రాబాద్/సనత్‌నగర్/కంటోన్మెంట్ జోన్ల బృందం, ఏప్రిల్ 14: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే అన్నివర్గాలకు సమన్యాయం లభిస్తుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బన్సీలాల్‌పేట్‌లోని బీజేఆర్‌నగర్‌లో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు తలసాని, మల్లారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, గాంధీ దవాఖాన వైద్యులు, కార్పొరేటర్లు, విద్యార్థి సంఘాల నాయకులు హాజరయ్యారు. ప్రపంచం మెచ్చిన అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. ప్రపంచ మేధావిగా కీర్తిగాంచిన అంబేద్కర్ కలలుగన్న కుల వివక్ష లేని సమసమాజ నిర్మాణం జరగాలని, ఆయన రాసిన రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని అన్నారు. దళితులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సాహం అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. ఆయన నిజమైన దళిత ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు.


తుకారాంగేట్‌లో నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి


బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు అంజలి ఘటిస్తున్న విద్యార్థి నేతలు


ఓయూ లా కళాశాలలో అంబేద్కర్ విగ్రహానికి లా విద్యార్థుల నివాళి

మోసపోతే.. గోస పడ్తం

- 130 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు
- కంటోన్మెంట్‌లో గులాబీ జెండాను ఎగరవేయాలి
- సన్నాహక సమావేశంలో కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

ముఖ్యనేతల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

కంటోన్మెంట్, ఏప్రిల్ 14: ఆరు గ్యారెంటీల పేరిట ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, 130 రోజుల్లో చేసిందేమీ లేదని కంటోన్మెంట్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి లోక్‌సభ, కంటోన్మెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని, లేకుంటే మోసపోతే గోస పడాల్సి వస్తుందన్నారు. కంటోన్మెంట్‌కు 2, 3 వార్డుల ముఖ్యనేతల సన్నాహక సమావేశం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగింది. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. రావుల మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని, ఇందుకోసం లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటు వేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కంటోన్మెంట్‌లో గతంలో కంటే ఎక్కువ మెజార్టీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎంతో సేవాతత్పరుడని, ప్రజాసేవకు పరితపించే రాగిడిని గెలిపించుకుంటేనే మంచి జరుగుతుందని చెప్పారు. పదేళ్ల పాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపింది కేసీఆర్ ఒక్కరేనని గుర్తు చేశారు. సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు అనితప్రభాకర్, పాండుయాదవ్, నేతలు టీఎన్ శ్రీనివాస్, వంగాల మల్లేశ్, మురళీయాదవ్, దేవులపల్లి శ్రీనివాస్, సాయికిరణ్, కుమార్ ముదిరాజ్, నర్సింహ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అంటేనే దివంగత ఎమ్మెల్యే సాయన్న గుర్తుకువస్తారని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత అన్నారు. మన నుంచి దూరమయ్యే వరకు సాయన్న నియోజకవర్గ ప్రజల అందరికీ అందుబాటులో ఉన్నారని గుర్తుచేశారు. ఇటీవల తన చెల్లెలు, దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత సైతం మనకు దూరం కావడంతో తమ కుటుంబం ఇంకా తేరుకోలేదని ఉద్వేగానికి లోనయ్యారు. గుర్తుకుఓటు వేసి ఆమె పిలుపునిచ్చారు. ఆరు గ్యారెంటీలు.. పది వారెంటీలు అన్నట్లు ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టి మొండిచెయ్యి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

జనమంతా గులాబీ వైపే: బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

ఒకటో వార్డు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

కంటోన్మెంట్, ఏప్రిల్ 14: కంటోన్మెంట్‌లో జనమంతా గులాబీ వైపే ఉన్నారని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. ఆదివారం 1వ వార్డు బోయిన్‌పల్లిలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యనేతలు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి కంటోన్మెంట్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత హాజరయ్యారు. నివేదిత మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే సాయన్న కుటుంబానికి ప్రజలంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని వెల్లడించారు. అన్నివర్గాల మద్దతుతో మరోసారి గులాబీజెండా ఎగరేస్తామన్నారు. రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. కంటోన్మెంట్‌లో ఎగిరేది గులాబీ జెండానేఅని స్పష్టం చేశారు. సమావేశంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎస్ శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ రామకృష్ణ, నర్సింగ్‌రావు, ఎనముల విజయ్, శ్రీధర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్లమ్మ సన్నిధిలో స్వరూపానందేంద్ర..



విశాఖ శ్రీ శారదా పీఠాదిపతులు స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారు ఆదివారం సాయంత్రం బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానాన్ని సందర్శించారు. దేవాలయ ఈవో కుంట నాగరాజు, ఆలయ చైర్మన్ కొత్తపల్లి సాయి గౌడ్‌లు స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి వారికి సంప్రదాయ స్వాగతం పలికారు. ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన స్వామి వారిని ఆలయ అధికారులు ఘనంగా సత్కరించారు. – అమీర్‌పేట్

ముగిసిన బైశాఖి వేడుకలు

అమీర్‌పేట్, ఏప్రిల్ 14: 325వ ఖల్సా సాజ్‌నా దివస్ (సిక్కు మత వ్యవస్థాపక దినం) పురస్కరించుకుని అమీర్‌పేట్‌లోని గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా జరుగుతున్న బైశాఖి వేడుకలు ఆదివారంతో ముగిశాయి. రాగి జత్తా భాయ్ వీర్‌సింగ్‌జీ హజూరీ, జ్ఞానీ విశాల్ సింగ్‌జీ , భాయ్ గురుప్రీత్ సింగ్‌జీ, భాయ్ గుర్జిందర్‌సింగ్‌జీలు ఆలపించిన గుర్బాణీ కీర్తనలు, గురుగ్రంథ్ పఠనంతో గురుగోబింద్‌సింగ్ స్టేడియం పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ప్రబంధక్ కమిటీ గురుద్వారా సాహెబ్ అమీర్‌పేట్ అధ్యక్ష, కార్యదర్శులు సర్దార్ దర్శన్‌సింగ్, సర్దార్ సురిందర్‌సింగ్, ఉపాధ్యక్షులు సర్దార్ కుశ్వంత్ సింగ్, సర్దార్ లాహోర్‌సింగ్, చైర్మన్ సర్దార్ అజిత్‌సింగ్ పాల్గొన్నారు.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 14: పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 250వ అన్నదానం నిర్వహించారు. వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులకు భోజనం సమకూర్చామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు. అనాథలు, నిరాశ్రయులను చేరదీసి వారికి ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు. సభ్యులు మానస, కీర్తి, కోమల్, నేహ, అఖిల్, హరీశ్, జతిన్, వంశీ, గౌతమ్ కృష్ణ పాల్గొన్నారు.

విశ్వగురు ఉగాది పురస్కారాలు..

ఉగాది అవార్డులు అందుకున్న వారితో జస్టిస్ శ్రీసుధ

అమీర్‌పేట్, ఏప్రిల్ 14: వివిధ రంగాల్లో నిష్ణాతులైన 40 మందికి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను ఆదివారం బేగంపేట్‌లోని హోటల్ ప్లాజాలో అందజేశారు. సంస్థ సీఈవో సత్యవోలు రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీసుధ హాజరై అవార్డులను అందజేశారు. బి.విజయ్‌కుమార్, బీవీఎస్ రావు, డాక్టర్ ఎస్ఎన్వీ సుబ్బారావు, కోన శ్రీనివాస్‌రావు, ఎంఎస్ విజయ్‌కుమార్, భవాని, ఎంజరాపు రమణమ్మ, బండి శ్రీనివాస్, రఘువీర్, క్రిష్ చింతలూరి, వినోద్ అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మికాంతం, పాఠశాల విద్యాశాఖ జేడీ పొన్నూరు మదన్ మోహన్, పారిశ్రామికవేత్త ఆర్క్ గ్రూప్ సీఎండీ గుమ్మి రాంరెడ్డిలతో పాటు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ టీమ్ సభ్యులు రవిచరణ్, పూజిత, కిశోర్‌కుమార్, డాక్టర్ ఎంఆర్ఎస్ రాజు, సారంగపాణి, యాదయ్య, విజయ్‌కుమార్, కృష్ణాది శేషు పాల్గొన్నారు.